# మన పథకాలు దేశానికే ఆదర్శం



ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి

- బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి
- ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో
- మహిళలు బోనాలు, హారతులతో ఘన స్వాగతం

ఆర్కేపురం, నవంబర్ 26 : సీఎం కేసీఆర్‌తోనే సమర్థవంతమైన పాలన సాధ్యమని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి అ న్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివా రం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఆమె పాల్గొన్నారు. దారి పొడవునా మహిళలు బోనాలు, హారతులు ఇస్తూ పూలతో ఘన స్వాగతం పలికారు. జై సబితమ్మ, కారు గుర్తుకే మన ఓటు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటికే అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు సమాజంలో అనేక మార్పులకు కారణమయ్యాయన్నారు. దేశంలోనే మొదటిసారి రైతు బంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. రైతు బీమా స్ఫూర్తితో బతుకుకు ఆర్థిక బరోసా కల్పిస్తూ 93 లక్షల మందికి 5లక్షల బీమా సౌకర్యం, పేద మహిళలకు రూ.3వేలు ఆర్థిక సహాయం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌లాంటి అనేక పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, ముప్పిడి లింగస్వామిగౌడ్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, సాజీద్, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షురాలు పటేల్ సునితా రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్క ఊర్మిలారెడ్డి, చామల శైలజారెడ్డి, మారం సుజాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో మంత్రికి స్వాగతం పలుకున్న మహిళలు

# నేడు గులాబీ దళ పతి రాక



చేవెళ్లలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాలలో
సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

- చేవెళ్లలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- ఫరా కళాశాలలో సభ ఏర్పాట్ల పరిశీలన

షాబాద్, నవంబర్ 26 : చేవెళ్లలో సోమవారం జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సభ వేదిక అలంకరణ, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం 11గంటలకు చేవెళ్లలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథులుగా, బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ హాజరు కానున్నట్లు తెలిపారు. సీఎం సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మొయినాబాద్ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, దేశమళ్ల ఆంజనేయులు, మద్దూరు మల్లేశ్, మాణిక్యారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్, శ్రీహరియాదవ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో సభ ఏర్పాట్ల పరిశీలన

షాద్‌నగర్, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో షాద్‌నగర్ పట్టణంలో సోమవారం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వం చేసిన ప్రగతి పనులను సీఎం కేసీఆర్ సభలో ప్రజలకు వివరిస్తారని చెప్పారు. పట్టణంలోని జడ్చర్ల రోడ్డులోని చెన్న రాములు మైదానంలో సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 11.30 గంటలకు సీఎం సభకు చేరుకుంటారని వివరించారు. ఆదివారం సాయంత్రం షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు సభ ఏర్పాటు పనులను పరిశీలించారు.



షాద్‌నగర్ పట్టణంలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధారూరు : గడ్డమీది గంగారం గ్రామంలో కేసీఆర్ చిత్రాపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ధారూరు, నవంబర్ 26 : సీఎం కేసీఆర్.. వికారాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో నియోజకవర్గం పరిధిలోని దళిత కుటుంబాలకు ఒకే విడుతలో దళిత బంధు ఇస్తానని ప్రకటించారు. దీంతో ఆదివారం ధారూరు మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో దళితులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి చిత్రాపటానికి క్షీరాభిషేకం చేశారు. దళితుల అభ్యున్నతి.. ఈ పథకం ప్రత్యేకత అని పార్టీ శ్రేణులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అమర్‌నాథ్, నాయకులు చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనాపూర్‌లో..

మర్పల్లి : మండల పరిధిలోని ఘనాపూర్‌లో ఆదివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ బిచ్చయ్య మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు దళితబంధు అందజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రహీం, దళిత నాయకులు పాల్గొన్నారు.



మర్పల్లి : ఘనాపూర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

# ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగేలా చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి**

వికారాబాద్, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రిటర్నింగ్ అధికారులు, మాడల్ అధికారులు, ఎస్‌హెచ్‌వోలు, ఇతర ఎన్నికల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విధి నిర్వహణలో చేపట్టాల్సిన అంశాలపై ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారుల పాత్ర చాలా కీలకమైందని, పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు.

### అన్ని వసతులు కల్పించాలి

పోలింగ్ కేంద్రాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీరు, ఎన్నికల సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సదుపాయం కోసం ప్రతి నాలుగు పోలింగ్ కేంద్రాలకు ఒక వాహనం ఏర్పాటు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నెల 29న ఉదయం 9.30 నుంచి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఎన్నికల సా మగ్రి పంపిణీ చేపట్టాలన్నారు. అనంతరం ఎన్నికల సిబ్బందిని వాహనాల్లో పోలీస్ ఎస్కార్టుతో రిటర్నింగ్ అధికారి చూపిన మార్గం పోలింగ్ కేంద్రాలకు చేరుకొనేలా చూడాలన్నారు.

### 28నుంచి 144 సెక్షన్

ఈ నెల 28 సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ రాత్రి వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అప్పటి నుంచి ప్రచార కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయాలని, మద్యం దుకాణాలను పూర్తిగా మూసి వేయించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో జానకిరెడ్డి, డీఆర్‌డీవో కృష్ణన్, డీపీవో తరుణ్ కుమార్, డీసీవో శంకరాచారి, సీపీవో నిరంజన్ రావు, ఆడిట్ ఆఫీసర్ వీరభద్ర రావు, డీఈవో రేణుకాదేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.


### ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు రెండు ర్యాండమైజేషన్‌లో ఎన్నికల విధులు కేటాయించామన్నారు. ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న 6,764 మంది ఉద్యోగులు

- 29వరకు పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం
- కలెక్టర్ భారతి హోళికేరి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం పోస్టల్ బ్యాలెట్ ద్వారా 6,764 మంది ఉద్యోగులు (పీవోలు, ఏపీవోలు, పీవోపీలు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసులు) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోళికేరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు సిబ్బంది సోమవారం రోజు తమ ఓటు హక్కును ఉపయోగంచుకునే అవ



కాశం ఉందని ఆమె తెలిపారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం 23వరకు దరఖాస్తు చేసుకున్న పీవోలు, ఏపీవోలు, పీవోపీలు ఈనెల 29 వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.